పద్మ ఆఫీసు నుండి వస్తూ ఆశగా వీధి గుమ్మం వైపు చూసి నిరాశ చెందింది. తన కంటె ముందు భర్తే వస్తాడని ఆశపడిన ఆమె నీరసంగా ఇంటికి వచ్చి, తలుపు తాళం తీసి లోపల కుర్చీలో కూలబడింది. బ్యాగ్ లోంచి తల్లి వ్రాసిన ఉత్తరం తీసింది. అప్పటికే చాలా సార్లు చదువుకున్నా, మళ్ళీ చదవసాగింది. అందులో యిలా వుంది-

పద్మకు,

అమ్మ ఆశీర్వదించి వ్రాయునది. ఉత్తరాలు రావటం లేదు. అందరూ క్షేమమని తలుస్తున్నాను. మొన్న శ్రీలతను చూసుకోవటానికి పిప్పర నుండి వచ్చారు. పిల్ల నచ్చిందన్నారు. కట్నం బాగానే అడుగుతున్నారు. నాన్న పోయాకే వచ్చిన డబ్బులో కొంత నీ పెళ్ళికి మరి కొంత పెద్ద చెల్లి అరుణ పెళ్ళికి ఖర్చయిన విషయం నీకు తెలిసిందే! ఏదో కొంచెం దాచగలిగాను. కాబట్టి నువ్వు ఒక పదివేలు సర్దగలిగితే ఈ కార్యం గట్టెక్కుతుంది. అదేనా అప్పుగా సర్దండి. మెల్లిగా తీరుస్తాను. తీర్చలేకపోతే నాకున్న నగైనా అమ్మి తీర్చుతాను. మీరిద్దరూ ఆలోచించుకొని వెంటనే ఉత్తరం వ్రాయండి. ఆశీస్సులతో-

మీ అమ్మ.

ఉత్తరం మడతపెట్టి ఆలోచనలో పడింది. తప్పకుండా సహాయం చేయాలి. తనిప్పుడు చేస్తున్న ఉద్యోగానికి సార్థకత చేకూరాలంటే తను సహాయం చేయాలి. అది తన బాధ్యత-తన కర్తవ్యం.

హల్లో డియర్!

ఉలిక్కిపడి చూసింది పద్మ. ఎదురుగా ముసి ముసి నవ్వులతో భర్త సుధాకర్.

కూర్చోండి. మంచినీళ్ళు టీ తీసుకొని వస్తాను. అని ఉత్సాహంగా లోపలికెళ్ళి అయిదు నిముషాల్లో టీతో ప్రత్యక్షమైంది.

"ఏమిటంత సీరియస్‌గా ఉత్తరం చదువుతున్నావ్" అన్నాడు మంచి నీళ్ళ గ్లాస్ అందుకొంటూ.

"ముందు రిలాక్స్ అవండి. మిగతా విషయాలు తర్వాత" అంది.

"శ్రీమతిగారి ఆజ్ఞ" అని టీ త్రాగి, సిగరెట్ అంటించి గుండె నిండా పొగ పీల్చి "చెప్పండి" అన్నాడు.

"అమ్మ ఉత్తరం వ్రాసింది."

"అలాగా! ఏమైనా విశేషాలా?"

"ఊహించి చెప్పండి."

అతను నవ్వి "బలే జోకు, నేనేమైనా మంత్రగాళ్లా చూడకుండా చెప్పడానికి" అన్నాడు.

పద్మ ముందుకు వంగి, శ్రీలతకు ఏదో సంబంధం కుదరబోతోందట" అంది.

"అలాగా! అయితే త్వరలో ప్రయాణం"

"అవును కదా! ఇంకో విషయం. అమ్మ మనల్ని పదివేల రూపాయిలు సర్దమంటోంది. అప్పుగా అడిగిందనుకోండి. ఒక వేళ ఇస్తే గిస్తే అప్పుగా ఇస్తామా?"

సుధాకర్ ప్రక్కన బాంబు పడినట్టుగా కంగారు పడ్డాడు. అంత వరకూ ఉత్సాహంగా వున్నవాడు గాలి తీసేసిన బెలూన్‌లా వేలాడిపోతున్నాడు.

"పది వేల రూపాయిలా?" తనలో గొణుక్కున్నాడు.

ఏమిటలా అయిపోయారు?" సీరియస్‌గా అంది.

"ఏమీ లేదు, మీ అమ్మగారు అడిగింది పది వందలు గాదు కదా పది వేలు ఆలోచిస్తున్నాను" అన్నాడు.

పద్మ మూతి ముడుచుకుని బాగా



ఆలోచించండి. రేపు ఏ విషయమూ చెప్పండి" అనేసి లోపలికి వెళ్ళి పోయింది.

సుధాకర్ కుడితిలో పడ్డ ఎలకలా ఆలోచనల్లో పడి కొట్టుకుంటున్నాడు.

ఇవ్వాలా...వద్దా! అమ్మో...పది వేల రూపాయిలు...అప్పనంగా...నో... వీల్లేదు అప్పుగానైనా అంత పెద్ద మొత్తం వడ్డీ లేకుండా అందులో అయిన వాళ్ళకి చట్ దీనికెందుకంత ఆలోచన ఏదో ఒక మాదిరి సహాయం చేసేస్తే సరిపోతుంది. అని ఒక నిర్ణయానికి వచ్చాడు. ఆ రోజసలు ఈ విషయం భార్య దగ్గర కూడా ప్రస్తావించలేదు. ఆమె కూడా అసలీ విషయం తేలేదు.

మర్నాడు.

ఆఫీసుకు సమయమవుతోంది. పద్మ చీర మార్చుకుని ఆఫీసుకు సిద్ధమై భర్త దగ్గరకు వచ్చి "నిన్న నేను చెప్పిన విషయం గురించి ఆలోచించారా?" అడిగింది.

"ఆ...ఒక నిర్ణయానికి వచ్చాను."

"సెలవివ్వండి" వెటకారంగా అంది.

తన భర్త డబ్బు మనిషే కావచ్చు, అంత మాత్రం చేత మూర్ఖుడు కాదని ఆమె అభిప్రాయం. సుధాకర్‌కి కూడా తెలుసు. పద్మ మంచి మనసు కలదని, అంతేకాదు చాలా మొండి ఘటమని. అందుకే సీరియస్‌గా వున్న ఆమెను ముందుచల్లబరచాలను కున్నాడు. అందుకే పద్మా, ఇలా కోపంగా చూడకురా...రా...ముందిలా కూర్చో...అని ఆమె చేయి పట్టుకోబోయాడుగానీ, ఆమె వెంటనే అతని చేయి విసరిగొట్టి, నాటకాలు, బుజ్జగింపులు తర్వాత. ముందు విషయం తేల్చండి. అవతల ఆఫీసుకెళ్ళాలి అంది.

సుధాకర్ కూడా సీరియస్‌ను నటిస్తూ ఓకే మేడమ్. నా నిర్ణయం వినండి. పదివేల రూపాయిలు ఇవ్వడమంటే అయ్యేపని కాదు. అత్తగారు అడిగారు కాబట్టి రెండు వేల రూపాయిలు పంపుదాం. అది అప్పుగా మాత్రం కాదు. అనేసి లేచి అడుగు ముందుకు వేయబోయాడు. పద్మ వెంటనే అతని చేయి పట్టుకొని ఆపింది.

"ఏమిటి?" ఆశ్చర్యంగా అడిగాడు.

"నా నిర్ణయం కూడా తెలుసుకొని వెళ్ళండి. అని అతని చేతిలో కాగితం వుంచింది. సుధాకర్ ఆ కాగితంలో వున్న విషయాన్ని చదవసాగాడు. అందులో యిలా వుంది.

జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ గార్కి,

జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం
ఏలూరు

ఛైర్మన్ గార్కి,

నమస్కారములు. నా పేరు జి. పద్మ. మీ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేయుచున్నాను. మా అధీనంలో నడచే పాఠశాలలో మా తండ్రిగారు టీచర్‌గా పనిచేస్తూ హఠాత్తుగా మరణించినారు. తర్వాత నాకు మీ ఆఫీసులో ఉద్యోగం ఇచ్చినారు. ఏ సదుద్దేశంతో నాకు ఉద్యోగం యిచ్చారో అది నెరవేర్చలేకపోతున్న అసహాయురాల్ని నేను. నా

# అర్జున అవార్డు ప్రదానంలో మెర్సికుట్టన్‌కు అన్యాయం జరిగింది



**నిరాశ చెందిన మెర్సికుట్టన్**

అర్జున అవార్డులు ప్రకటించినప్పుడల్లా రకరకాల వివాదాలు, విమర్శనలు చెలరేగుతుంటాయి. ఈ అర్జున అవార్డులు క్రీడాకారులకు ఉత్సాహం, ప్రేరణ ఇచ్చే బదులు కొందరికి నిరుత్సాహం, మనోవేదనాన్ని కలిగిస్తాయి. మొన్న 1988 సంవత్సరపు అర్జున పురస్కారాలు ఇచ్చినప్పుడు తన కంటే తక్కువ స్థాయి ప్రదర్శన నిచ్చిన అశ్విని నాచప్పకు అర్జున ఎవార్డివ్వడం ఎంతో అసమంజసం, అన్యాయమని ప్రముఖ క్రీడాకారిణి మెర్సికుట్టన్ ఎంతో ఆవేదన వ్యక్తం చేయడమేగాక క్రీడల నుంచి విష్కృమిస్తున్నట్లు ప్రకటించింది.

1979 నుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొంటున్న మెర్సికుట్టన్ 1979 జాతీయ పోటీల్లో 200 మీటర్ల పరుగులో బంగారు పతకాన్ని నెగ్గింది. తర్వాత 1980, 81, 82 జాతీయ పోటీల్లో లాంగ్ జంప్‌లో కూడా బంగారు పతకాల్ని నెగ్గింది. 1982 ఆసియా క్రీడల్లో మెర్సికుట్టన్ లాంగ్ జంప్‌లో వెండి పతకాన్ని నెగ్గింది. అసలు ఈ ఆసియాడ్‌లో బంగారు పతకాన్ని నెగ్గాల్సింది. కాని ఆమె దూకిన 6:40 మీటర్ల దూరాన్ని దురదృష్టవశాత్తు "ఫౌల్" ప్రకటించారు లేకపోతే మెర్సి బంగారు పతకాన్ని నెగ్గి వుండేది. 1982లో మెర్సికుట్టన్ స్థాపించిన 6:26 మీటర్ల రికార్డు నేటికి అలాగే నిలబడి వుంది. పైగా మెర్సి ఆరు మీటర్ల దూరాన్ని కనీసం ఒక డజను సార్లయిన అధికమించింది. మెర్సికుట్టన్ ప్రతిష్ఠాత్మకమైన ఆసియా క్రీడలు, కామన్ వెల్త్ క్రీడలు, ప్రపంచ క్రీడలు, ఒలింపిక్స్ ఇంకా రష్యాలో జరిగిన స్పార్టికేడ్ పోటీల్లో పాల్గొన్న ఏకైక భారతీయ మహిళ. మెర్సి భర్త జె. కుట్టన్ కూడా ఆసియా క్రీడల్లో వెండి, మరియు కంచు పతకాన్ని నెగ్గిన అథ్లెట్. తన కోచ్‌గా వున్న భర్త సలహాను అనుసరించి మెర్సికుట్టన్ 'లాంగ్ జంప్‌తో బాటు 400 మీటర్ల పరుగులోను పాల్గొనడం ప్రారంభించింది. ఒక కాన్పు (పుత్రుడు) అయ్యాక కూడా మెర్సి లాస్ ఏంజలెస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న వందనరావు, పైని ఇంకా వందన షాన్ బాగ్ వంటి క్రీడామణుల నోడించి 400 మీటర్ల పరుగులో దేశంలో మేటి రన్నర్‌గా పేరుగాంచింది. సియోల్ ఒలింపిక్స్ ముందు జరిగిన ఢిల్లీ ట్రయల్స్‌లో 400 మీటర్ల దూరాన్ని 53:06 సెకన్లలో పరుగెత్తి ఒలింపిక్స్‌లో పాల్గొనే అర్హత సంపాదించింది. కాని అశ్విని నాచప్ప అసలు టీములో ఎంపికవ్వక రిజర్వుగా మాత్రమే ఎంపికయింది. ఇక సియోల్ ఒలింపిక్స్‌లో మెర్సికుట్టన్ మొదటి హీట్స్‌లో బాగా పరుగెట్టి రెండవ రౌండ్‌లో పాల్గొనగా పి.టి. ఉషతో సహా ఏ భారత క్రీడామణి రెండవ రౌండ్‌కు క్వాలిఫై కాలేదు. పైగా అశ్విని నాచప్ప, వందనరావు, వందన షాన్ బాగ్‌లకు క్రమశిక్షణ రాహిత్యం క్రింద షోకాజ్ నోటీసులివ్వబడ్డాయి. అయినా 1988లో అశ్విని నాచప్ప ప్రదర్శనగాని, ప్రవర్తనగాని సరిగా లేనప్పుడు తాను మంచి ప్రదర్శనలిచ్చినా తనను కాదని అశ్విని నాచప్పకు అర్జున అవార్డివ్వడం కేవలం రాజకీయాలవి వక్కాణించి చెప్పింది మెర్సి. 1987లో ఒక జాతీయ అంశము కూడా నెగ్గని వందనరావు వందన షాన్ బాగ్‌లకివ్వడం కూడా చాలా అసమంజసం అని చెప్పింది. కేరళలో పుట్టి జంషెడ్‌పూర్‌లోని 'టాటా' కంపెనీలో పని చేస్తున్న మెర్సికుట్టన్ తన కెవ్వరు "గాడ్ ఫాదర్" లేకపోవడమే ఈ అన్యాయానికి కారణమని వాపోయింది. పి.టి. ఉషతో బాటు అనేక ప్రముఖ క్రీడాకారులు మెర్సికుట్టన్‌కు అర్జున పురస్కారం ఇవ్వకపోవడం చాలా అన్యాయం అని చెప్పారు. మునుముందు ప్రతిష్ఠాత్మకమైన అర్జున పురస్కారాలు ఇవ్వడంలో జాతీయ క్రీడా సంఘం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇంకా ప్రభుత్వం ఆలోచించి అర్హులైన క్రీడాకారుల కివ్వడం ఎంతైనా సమంజసం.

— అలీ అక్బర్

---

తల్లికి నా వారికి సహాయంగా వుండలేని పరిస్థితిలో నేమున్నాను. కాబట్టి నా ఉద్యోగం డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగిగా వున్న నా తమ్ముడికిస్తే వాడు నా వారికి అండగా వుండగలడని హామీ యిస్తున్నాను. తప్పక ఈ సహాయం చేయగలరని ఆశిస్తున్నాను.

నమస్కారములతో

భవదీయురాలు

పద్మ

సుధాకర్ కాగితం మడత పెట్టి వెకిలి నవ్వొకటి నవ్వాడు. గొంతులో పచ్చి వెలక్కాయ అడ్డు పడ్డట్టుగా అయ్యాడు. ఆలోచనలో పడ్డాడు.

కూడికలు, తీసివేతలు వేస్తున్నాడు. అమ్మో-పద్మ చేస్తున్న ఉద్యోగం చేయిజారిపోతే చాలా నష్టం.

ఇంతలో పద్మ అతని చేతిలోంచి కాగితం లాక్కొంది. లోపలికి వెళ్ళింది. సుధాకర్ ఆమె వెనుకే వెళ్ళి అంత కోపమైతే ఎలాగోయ్, నా మాట విను" అన్నాడు.

ఇంకేమీ వినక్కర్లేదు. మీ వెధవ బుద్ధి బయట పడింది.

సుధాకర్ ఆమె చుబుకం పట్టుకొని సారీ డియర్, ఇదిగో పదివేలే గదా! ఆల్ రైట్... ఈ రోజే డి.డి. పంపిస్తాను. సరేనా-త్వరగా తెములు. నేను స్కూటర్ మీద దింపుతాను. అని బయటకు వెళ్ళాడు.

పద్మ విజయగర్వంతో బ్యాగ్ తీసుకొంది.

అమ్మో! ఈ మగవాళ్ళు అందితే జుట్టు-అందక పోతే కాళ్ళూ పట్టుకుం టారు. అని అనుకొంటూ వెళ్ళి భర్త వెనకాల స్కూటర్ మీద కూర్చుంది. స్కూటర్ ముందుకు దూసుకు వెళ్ళింది.